క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



శంకరరావును పరామర్శిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్, దేవరవలస మాజీ సర్పంచ్ తిరుమరెడ్డి గౌరీశంకరరావు అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు ఎంపీపీ మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, ఎంపీటీసీ తిరుమరెడ్డి లక్ష్మణరావు, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, నాయకులు జనపాల ధనుంజయరావు, పకీరు, పీరుకట్ల అప్పలరాజు పాల్గొన్నారు.

ఇరుముడి దుప్పట్ల పంపిణీ



స్వాములకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

శ్రీకాకుళం కల్చరల్: అయ్యప్ప దీక్షాపరులకు ఇరుముడి దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు. బొంతావారివీధిలోని శ్రీకృష్ణార్జున మందిరంలో జరిగిన కార్యక్రమంలో 150 మంది స్వాములకు అమెరికాకు చెందిన గరిమెళ్ల విజయ్‌కుమార్, బరాటం శ్రీనివాస చక్రవర్తి, కోరాడ శంకర్‌కుమార్, యెండ్లూరి హనుమాన్ ప్రసాద్, రమేష్ నారాయణ్, కె.రేణుకారాణిల సహకారంతో దుప్పట్లు అందజేసినట్లు నిర్వాహకులు మిమిక్రీ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రామభజన



భజన చేస్తున్న భక్తులు

గార: మండలంలోని రామచంద్రాపురం పంచాయతీ జొన్నలపాడు కాలనీలో రామమందిరం వద్ద హరేరామ, హరే కృష్ణ భజన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంభమైన సందర్భంగా ఆదివారం వేకువజామున నగర సంకీర్తన నిర్వహించారు. కార్యక్రమంలో జైశ్రీరామ్ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. బూరవెల్లిలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కార్తీక పురాణ ప్రవచనం ప్రారంభమయ్యింది. వారాహి ఉపాసకులు ఆరవెల్లి ఆనందకాశ్యప్ ప్రవచించారు. హిందువులు పవిత్రంగా భావించే గోమాత విశిష్టత, పూజ, హైందవ ధర్మం, సంప్రదాయాలను వివరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పాత్రునివలసలో పశువైద్యశిబిరం



పశువులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: పాత్రునివలసలో ఆదివారం సత్యసాయిసేవాసమితి సభ్యులు పశువైద్యశిబిరం నిర్వహించారు. 32 పశువులకు, మేకల మందకు ఉచితంగా వ్యాక్సిన్లు వేయించారు. ముందుగా సత్యసాయి పల్లకి తిరువీధి నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు సంపత్‌కుమార్, ఎం.చిట్టిబాబు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని సంఘ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే గొండు శంకర్‌ను కిష్టప్పపేటలోని ఆయన నివాసంలో కలిసి ఆదివారం వినతిపత్రం అందజేశారు. మెటాఫోర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, బకాయి వేతనాలు విడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఒకటి రెండు రోజుల్లో రిమ్స్‌ను సందర్శించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని ముద్దాడ, అజ్జరాం గ్రామాల్లో రోడ్డు పనులను ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి ఆదివారం ప్రారంభించారు. మండల పరిషత్, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ పనులు చేపడుతున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దాడ శంకర్, నాయకులు బెండు రామారావు తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



జి.సిగడాం మండలం పెంట గ్రామం నుంచి పొగిరి వెళ్లే ప్రధాన రహదారిలో నేల బావి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రిపూట ఏమాత్రం ఆదమరిచినా ప్రమాదం తప్పదు. అధికారులు స్పందించి తక్షణమే బావి చుట్టూ రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. – జి.సిగడాం

'ప్రకృతి' విత్తనాలు సిద్ధం



రబీలో కూరగాయల సాగుకు ప్రాధాన్యమివ్వాలని ప్రకృతి వ్యవసాయ సమన్వయకర్త వై.చంద్రకళ అన్నారు. మెట్టపేటలో రబీ వ్యవసాయ ప్రణాళికపై ఆదివారం రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం చిక్కుడు, జొన్న, తోట, గోంగూర, బీర, కాకర, ఆనప, మిరప, బీట్ రూట్, క్యారెట్, ఆకుకూరల విత్తనాలు పంపిణీ చేశారు. ఎచ్చెర్ల ఇన్‌చార్జి సువ్వారి సన్యాసిరావు, సిబ్బంది పాల్గొన్నారు. – ఎచ్చెర్ల క్యాంపస్

బీచ్‌లో అప్రమత్తం



కార్తీక మాసం సందర్భంగా కె.మత్స్యలేశం, మెగదాలపాడు, శ్రీకూర్మం– మత్స్యలేశం బీచ్‌ల వద్ద ఆదివారం పిక్నిక్ సందడి నెలకొంది. సముద్రస్నానాలు సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా కళింగపట్నం మెరైన్ స్టేషన్ సీఐ బూర ప్రసాదరావు ఆధ్వర్యంలో సిబ్బంది సందర్శకులను అప్రమత్తం చేశారు. బీచ్‌ల వద్ద గస్తీ కాశారు. – గార

గణితం..స్పందన అనూహ్యం



సిక్కోలు గణిత ఉపాధ్యాయ ఐక్యవేదిక సభ్యులు, గణిత ఉపాధ్యాయులు జి.సాంబశివరావు, బి.నర్సింహులు ఆధ్వర్యంలో జె.ఆర్.పురం హైస్కూల్లో ఆదివారం విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించారు. 101 మంది హాజరు కాగా 22 మందిని జిల్లా స్థాయి పరీక్షకు ఎంపిక చేశారు. విజేతలకు డిసెంబర్ 22న రామానుజన్ జయంతి సందర్భంగా బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కృష్ణవేణి పాల్గొన్నారు. – రణస్థలం

తోటల సాగు.. లాభాలు బాగు



ఎస్ఎంపురం పరిధిలో నీలగిరి సాగు

- నీలగిరి, సరుగుడు పెంపకంపై రైతుల ఆసక్తి
- ఏటా పెరుగుతున్న సాగు విస్తీర్ణం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల నియోజకవర్గంలో తోటల సాగుకు ప్రాధాన్యం పెరిగింది. మెట్టు భూములు ఎక్కువగా ఉండటం, వర్షాధారం ఆధారంగా సాగుకు అవకాశం ఉండటం, పెట్టుబడి మినహా యాజమాన్య ఖర్చులు తక్కువగా ఉండటంతో నీలగిరి, సరుగుడు, జీడిమామిడి, కొబ్బరి పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఎచ్చెర్ల మండలంలో ఎచ్చెర్ల, ఎస్ఎంపురం, బడివానిపేట, కొయ్యాం, కుప్పిలి, బొంతల కోడూరు, అరిణాం అక్కవలస, చిలకపాలేం, ఎస్ఎస్ఆర్‌పురం.. లావేరు మండలంలో నేతేరు, లక్ష్మీపురం, అదపాక, దుంపవలస, గురుగుబిల్లి, బెజ్జిపురం, మురపాక, పెద్దకొత్తపల్లి, విజయరాంపురం.. రణస్థలం మండలంలో కొచ్చెర్ల, కొవ్వాడ, దోనుపేట, కోటపాలేం, పాతర్లపల్లి, మరువాడ, మెంటాడ.. జి.సిగడాం మండలంలో మద్రివలస, బాతువ, గడ్డకంచరాం, నడిమివలస, చెట్టిపొదిలాం, మధుపాం, జాడ, డీఆర్‌వలస, పున్నాం వంటి ప్రాంతాల్లో సరుగుడు, నీలగిరి సాగు ఎక్కువగా ఉంది. భూమి, వర్షాలు అనుకూలిస్తే నాలుగేళ్లకు పంట చేతికందుతుంది. ప్రస్తుతం నీలగిరికి డిమాండ్, ధర మెరుగ్గా ఉంది. నీలగిరి, సరుగుడు నర్సరీలు సైతం ఎచ్చెర్ల, కేశవరావుపేట, కింతలిమిళ్లు వంటి ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. భద్రచలం, రాజమండ్రి వంటి ప్రాంతాల నుంచి క్లోన్స్ మొక్కలు తెచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు. ఇక్కడే రైతుల నుంచి పంటను కొనుగోలు చేసి పేపర్ మిల్లులకు తరలిస్తుంటారు.

మండలం	తోటలు(విస్తీర్ణం ఎకరాల్లో)
ఎచ్చెర్ల	10500
లావేరు	9500
రణస్థలం	11700
జి.సిగడాం	2800



ఎచ్చెర్లలో నీలగిరి నర్సరీ

నీలగిరి సాగుకు ప్రాధాన్యం



గతంలో గోగు, కంది, వేరుశనగ వంటి పంటలు సాగు చేసేవారు. యాజమాన్య ఖర్చులు, కూలీల వ్యయం పెరగడం, వర్షాలు అనుకూలించకపోవడంతో నీలగిరి, సరుగుడు మొక్కల పెంపకానికి ప్రాధాన్యమిస్తున్నారు. మొక్కల కొనుగోలు నాటేందుకు తప్ప ఇతరత్రా ఖర్చులు పెద్దగా ఉండవు.

– పైడి రంగనాథం, ఫరీదుపేట

డిమాండ్ బట్టి ఆదాయం..



గతంలో సరుగుడు ఎక్కువగా సాగు చేసేవారు. ప్రస్తుతం నీలగిరికి డిమాండ్ ఉంది. కలప రేటు సైతం మెరుగ్గా ఉంది. దీంతో ఎక్కువగా నీలగిరి సాగు చేస్తున్నారు. ప్రారంభంలో సాగుకు ఖర్చు ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలంలో మొక్కలు నాటాక కొన్ని నెలలు మాత్రమే యాజమాన్య ఖర్చులు ఉంటాయి.

– కింతలి ఆదినారాయణ, ఎస్ఎంపురం

వర్షాలు అనుకూలించకే..

ప్రస్తుతం వర్షాలు అనుకూలించకపోవటం, కూలీల కొరత, యాజమాన్య ఖర్చులు పెరగటం వంటి కారణాలతో తోటల సాగుకు రైతులు ప్రాధాన్యమిస్తున్నారు. ఇటీవల కాలంలో నీలగిరి సాగుకు రైతులు ఎక్కువగా ప్రాధాన్యమిస్తున్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో తోటలు, ఉద్యానవన సాగు అధికం.

– వై.సురేష్, వ్యవసాయాధికారి, ఎచ్చెర్ల

'టూ టౌన్'లో గందరగోళం!



సిబ్బందితో మాట్లాడుతున్న కొత్త సీఐ ఈశ్వరరావు

శ్రీకాకుళం క్రైమ్ : నిన్న మొన్నటి వరకు ఆ స్టేషన్ పేరు విన్నా.. సీఐ వస్తున్నారని తెలిసినా ఆకతాయిల నుంచి రౌడీషీటర్ల వరకు అంతా ఉలిక్కిపడేవారు. ఇప్పుడు అదే స్టేషన్‌లో సిబ్బందే ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసే స్థాయికి చేరుకోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదివరకు పనిచేసిన సీఐ ఉమామహేశ్వరరావు బదిలీ కావడంతో ఆయన స్థానంలో విశాఖ రేంజి వీఆర్ నుంచి సీఐ పి.ఈశ్వరరావుకు ఇక్కడ పోస్టింగ్ లభించింది. మంత్రి అచ్చెన్న పట్టుబట్టి మరీ ఈయనకు ఇక్కడ పోస్టింగ్ వేయించారని సమాచారం. ఈయన ఆదివారం విధుల్లోకి చేరిన వెంటనే సిబ్బందితో ఫాల్ ఇన్ నిర్వహించి సమస్యలు తెలియజేయాలని కోరారు. రెండేళ్లుగా ఒకే వ్యక్తిని స్టేషన్ రైటర్‌గా కొనసాగించారని.. ఇప్పటికైనా కొత్త రైటర్‌ను నియమించాలని సిబ్బంది ఫిర్యాదు చేశారు. గత సీఐ వద్ద ఓ హెడ్ కానిస్టేబుల్ తోటి సహచరులపైనే చాలా మార్లు ఫిర్యాదుచేసి వివక్ష చూపేలా వ్యవహరించారని ఏకరువు పెట్టుకున్నారు. స్టేషన్‌లో అనధికార వ్యక్తులు సంచారం ఎక్కువైందని.. బయట వ్యక్తులు వచ్చి సెటిల్‌మెంట్లు చేస్తున్నారని చెప్పారు. అనంతరం సీఐ స్పందిస్తూ ఇకపై అలాంటివేవీ జరగకుండా చూస్తానని అన్నారు.

రెడ్‌క్రాస్ ఔదార్యం



యాచకుడికి సపర్యలు చేస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్: అరసవల్లిలో నిస్సహాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధుడికి రెడ్‌క్రాస్ ప్రతినిధులు సపర్యలు చేసి ఆదుకున్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో కొత్త దుస్తులు అందించారు. సి.వి.నాగజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉమాశంకర్, జి.పవన్, వెంకటరమణ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు



చెక్ అందజేస్తున్న బలివాడ ప్రభాకరరావు దంపతులు

అరసవల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి నగరానికి చెందిన బలివాడ ప్రభాకరరావు, సత్యవతి దంపతులు రూ.1,00,001 విరాళాన్ని చెక్కు రూపంలో ఆదివారం అందజేశారు. అలాగే విశాఖకు చెందిన వైశ్యరాజు సురేష్ చంద్రరాజ్, ఉషారాణి దంపతులు రూ.1,00,116 విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఆలయ సూపరింటెండెంట్ కనకరాజుకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన వేత్త పసుమర్తి



మాట్లాడుతున్న రచయిత అట్టాడ అప్పలనాయుడు

శ్రీకాకుళం కల్చరల్: పసుమర్తి రామారావు న్యాయవిజ్ఞానవేత్త అని పలువురు వక్తలు కొనియాడారు. నగరంలోని ఓ హోటల్‌లో పసుమర్తి రామారావు శతజయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. ముందుగా పసుమర్తి రామ్‌మనోహర్, రాజేష్‌లు రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కుటుంబ సంక్షేమం కంటే ప్రజా ప్రయోజనాలకే పసుమర్తి ప్రాధాన్యమిచ్చారని, ఉత్తమ న్యాయవాదిగా, సోషలిస్టు నాయకునిగా కీర్తి సాధించారని కొనియాడారు. కక్షిదారులు ఫీజు ఇచ్చినా ఇవ్వకపోయినా కేసు గెలవడమే లక్ష్యంగా పనిచేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కథా రచయిత అట్టాడ అప్పలనాయుడు, విజయనగరం సబ్ జడ్జి టి.వి.రాజేష్‌కుమార్, వి.జి.కె.మూర్తి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిలారి ఈశ్వరరావు, జంధ్యాల శరత్‌బాబు, వాండ్రంగి కొండలరావు, న్యాయవాదులు తర్లాడ రాధాకృష్ణ, పరవాడ లక్ష్మీ, చాపర రమేష్, సోంపేట మాజీ ఎంపీపీ మంగి గణపతి, జేఎల్ అలుగోలు సురేష్ పాల్గొరు

ఈశ్వరుడు జ్ఞాన స్వరూపుడు



సాయికుమార్‌ను సత్కరిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: ఈశ్వరుడు జ్ఞాన స్వరూపుడు, లయకారుడు, ఐశ్వర్య ప్రదాత అని అష్టావధాని రంప సాయికుమార్ అన్నారు. నగరంలోని ఉపనిష్మందిరంలో ఆదివారం శివ వైభవంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివుడికి అభిషేకం చేసి భోళాశంకరుడి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో పతంజలి శాస్త్రి, రంగడు ప్రసాదరావు, తెన్నేటి విక్రమశర్మ, మందుల మోహనరావు, పి.బాబూరావు, సనపల నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఓంకారంతో ఆధ్యాత్మిక చింతన



మాట్లాడుతున్న యోగా గురువు నాగేశ్వరరావు

శ్రీకాకుళం కల్చరల్: ఓంకారం పఠిస్తే ప్రతిఒక్కరిలోనూ ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. నగరంలోని సత్యసాయి పెద్దమందిరంలో పతంజలి యోగా విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఓం కారం విశిష్టతపై ఆదివారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరభట్ల శ్రీరామశర్మ, యోగాచార్య రామారావు, యోగా గురువులు నాగేశ్వరరావు, తంగి స్వాతిలు మాట్లాడుతూ ఓంకారం చదివితే మానవ శరీరంలోని 72 నాడులు శుభ్రపడి ఆరోగ్యానికి మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో యోగా గురువులు మురళీకృష్ణ, సురంపల్లి సుధారాణి, గాయత్రి కిరణ్‌కుమార్, నరసింహమూర్తి, పట్నాయిక్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీలకు లాఫింగ్‌క్లబ్ చిన్నారులు



చిన్నారులతో లాఫింగ్ క్లబ్ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్:

రంగోత్సవ్ జాతీయ పోటీల్లో విజేతలుగా నిలిచిన పాత శ్రీకాకుళంలోని చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ చిన్నారులు అంతర్జాతీయ పోటీలకు సిద్ధమవుతున్నారని క్లబ్ నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు తెలిపారు. పోటీలకు ఎంపికైన ఐ.సాత్విక, సాయిసందేశ్, మేఘన, నేహాబితలను ఆదివారం అభినందించారు. కార్యక్రమంలో బీఎంఎస్ పట్నాయిక్, నటుకుల మోహన్, నిక్కు హరిసత్యనారాయణ, సాయి ప్రసాద్, దీప్తి పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం



జి.సిగడాం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి రెడ్‌బుక్ రాజ్యాంగం నడిపిస్తున్నారని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ దుయ్యబట్టారు. ఆదివారం దేవరవలసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడమే సీఎం చంద్రబాబు నైజమన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు.

వివాహిత అదృశ్యం

ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాక గ్రామానికి చెందిన యండ విజయలక్ష్మి గత నెల 23 నుంచి కనిపించడం లేదని ఆమె భర్త కుమార్ లావేరు పోలీసుస్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదుచేశారు. ఈమె ఓ ప్రైవేటు కాలేజీలో ఆయాగా పనిచేస్తోంది. గత నెల 23న కాలేజీకు వెళ్లి తిరిగి రాలేదు. ఎస్సై లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు వినతుల స్వీకరణ

రణస్థలం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు మండల స్థాయి అధికారుల సమక్షంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరిస్తామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రాజెక్టులతో విజ్ఞానం

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని బ్యాంకర్స్‌కాలనీలో విశాఖ స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సీ) కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పిల్లల ప్రాజెక్టులను చూసేందుకు పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు అవకాశం కల్పించింది. కార్యక్రమంలో విశాఖ స్కూల్ చైర్మన్ డాక్టర్ కె.మధుసూదన్, వైస్ చైర్మన్ గీత, హెచ్ఎం పి.రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కెన్యాలో భారతీరమేష్ ప్రదర్శన

శ్రీకాకుళం కల్చరల్: పట్టణానికి చెందిన ప్రముఖ సినీ గాయకుడు భారతీ రమేష్ కెన్యా రాజధాని నైరోబిలో సంగీత విభావరి నిర్వహించారు. నంది అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గాయకులు మాళవిక, సింహాచలంతో కలిసి తెలుగు సినీ నేపథ్య గీతాలను ఆలపించారు. అనంతరం సత్కారం అందుకున్నారు.

స్థల వివాదంపై కేసు నమోదు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని రాగోలు సరిహద్దులో పెట్రోల్‌బంక్ సమీపంలో 40 సెంట్ల స్థలంపై కొంతకాలంగా వివాదం జరుగుతోంది. ఈ క్రమంలో ఆదివారం కూడా ఆమదాలవలసకు చెందిన ఇరువర్గాలు వాగ్వాదానికి దిగాయి. ఒకరిపై ఒకరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. రూరల్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా తెరవే కవి సమ్మేళనం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని శాంతినికేతన్ కళాశాల ఆవరణలో తెలుగు రచయితల వేదిక (తెరవే) 98వ నెలవారీ సాహితీ సమావేశం ఆదివారం నిర్వహించారు. తెరవే అధ్యక్షుడు యు.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు కవులు తమ రచనలను చదివారు. కార్యక్రమంలో చోడవరం ఈశ్వరరావు, ఇద్ది పాపయ్య, కిల్లాన శ్రీని వాస్, నిక్కు అప్పన్న, టీవీ దుర్గాప్రసాద్, వి.రాజారావు, వి.శ్రీనివాసరావు, భోగెల ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు, టి.లింగరాజు, ఐఎస్‌సీ ప్రసాద్, కుప్పిలి త్రినాధరావు, నిక్కు హరిసత్యనారాయణ, తెప్పల కృష్ణమూర్తి పాల్గొన్నారు.